# రోడ్ షో ను విజయవంతం చేయాలి : పొట్టోళ్ళ శ్యామ్ గౌడ్

యాదాద్రి(బీబీనగర్)ఏప్రిల్ 27(ప్రజాదర్బార్) బీబీనగర్ పట్టణకేంద్రంలో నేడు నిర్వహించే కార్నర్ మీటింగ్ మరియు రోడ్ షో లను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోళ్ళ శ్యామ్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఎమ్మెల్యే కుంభం అ నిల్ కుమార్ రెడ్డి, భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొంటారని, రోడ్ షో ఆదివారం సాయంత్రం 4 గంటలకు సాయిబాబా గుడి నుండి ప్రారం భమై పోచంపల్లి చౌరస్తా వరకు ఉంటుందని, పోచంపల్లి చౌరస్తా కార్నర్ లో కార్నర్ సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.


ప్రజాదర్బార్

తెలుగు దినపత్రిక

జిల్లా అనుబంధం

ఆదివారం,ఏప్రిల్,28,,2024

పేజీలు : 8


# బతికినంత కాలం జిల్లా ప్రజలతోనే

**- గెలిపించండి మీ గొంతుకనవుతా...- ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం- విలేకరుల సమావేశంలో ఖమ్మం బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధు**








ఖమ్మం ప్రతినిధి, ఏప్రిల్ 27 (ప్రజాదర్బార్) : నేను ఖమ్మం జిల్లా రైతు బిడ్డను, ఇక్కడే పుట్టి పెరిగి ఇక్కడే బతికాను, వారితోనే నిత్యం కలిసి మెలిసి జీవితాంతం ఉంటాను. నా తల్లి పుట్టిన ఊరు కొక్కిరేణి గ్రామం. నా గొంతిలో ప్రాణం ఉన్నంత కాలం నా ప్రజలతోనే, వారి మధ్యలోనే ఉంటా...ఈ ఎన్నికల్లో మీ ఆశీర్వాదంతో మళ్లీ పార్లమెంట్ కు వెళ్లి ప్రజా సమస్యలపై కోట్లాడి మరింత అభివృద్ధికి కృషి చేస్తానని బీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వ రరావు పేర్కొన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సంద ర్భంగా శనివారం ఖమ్మం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో నామ మాట్లాడారు. గత రెండు ఎన్నికల్లో మంచి మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపితే పార్లమెంట్లో తెలంగాణ గొంతుకనై విభజన హామీలు, ప్రాజెక్టులు, నిధులు, అనేక సమస్యలపైన గళాన్ని పార్లమెంట్లో వినిపించి వాటిని సాధించానని చెప్పారు. ఎక్కడికి వెళ్లినా.. నా పోరాటం జిల్లా ప్రజల గురించే ఆలోచన చేసుకుంటానని తెలిపారు. రైల్వేలైన్లు, జాతీయ రహదారులు, రైల్వేస్టేషన్ అభివృద్ధి, సిసి రోడ్లు వివిధ పథకాల కింద జరిగిన అభివృద్ధి వెనుక తన కృషి ఉందన్నారు. కేంద్రంపై పోరాటం చేయడం వల్లనే ఎన్నో సాధించామని చెప్పారు. తన తల్లి గారిది తిరుమలాయపాలెం మండలం కొక్కిరేణి గ్రామమని, 10వ తరగతి వరకు పాల్వంచలో, ఇంటర్ కొత్తగూడెంలో చదివానని నామ గుర్తుచేశారు. ప్రజాసేవలోనే ముందుకు సాగుతున్నానని, మళ్లీ ఆశీర్వదించి పార్లమెంట్ కు పంపాలని కోరారు. తన తండ్రి నామ ముత్తయ్య ట్రస్ట్ ద్వారా పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు చేసిన సంగతి తెలిసిందేనని పేర్కొన్నారు. నమ్మశక్యం కాని విధంగా ఎంతో అభివృద్ధి చేసిన కెసిఆర్ కు అండగా నిలవాల్సిన సమయం ఆసన్నమైందని చెప్పారు. తెలంగాణ గొంతుక పార్లమెంట్లో వినిపించాలంటే బీఆర్ఎస్ ఎంపీలు చేయ వలసిన బాధ్యత అందరిపైనా ఉందని నామ చెప్పారు. మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ... రెండు దశాబ్దాలుగా ఖమ్మం జిల్లా ప్రజలతో అవినాభావ సంబంధం కలిగి ఉన్న నామను గెలిపించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ఆయన గెలుపు ద్వారా మరింత అభివృద్ధి జరుగుతుందని చెప్పారు. ఈ నెల 29, 30 తేదీల్లో జరిగే కేసీఆర్ బస్సుయాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ... 60 ఏళ్ల పాటు ప్రజల్ని గోసపెట్టిన కాంగ్రెస్ ను తరమాలని అన్నారు. ఈ సమయంలో నామ లాంటి నాయకుడు లోక్సభలో ఉండాలని, తద్వారా తెలంగాణ మరింత అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందని చెప్పారు. అలవికాని హామీలుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ వంద రోజుల్లోనే ప్రజల విశ్వాసం కోల్పోయిందని వద్దిరాజు రవిచంద్ర అన్నారు కాంగ్రెస్ పార్టీ వల్ల ఒరిగేది ఏమీ లేదని, ఉన్న ఏకైక రాజ్యసభ సీటును కేసీఆర్ బిసిలకు ఇచ్చారని, కెసిఆర్ ను బీసీలంతా కాపాడుకోవాలని అన్నారు. విలేఖర్ల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, ఉప్పల వెంకటరమణ, ఉద్యమ నాయకులు బొమ్మెర రామ్మూర్తి, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# హామీలను అమలు చేయడంలో విఫలమైన కాంగ్రెస్

## - డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్





నిజాంపేట్, ప్రజాదర్బార్ ప్రతినిధి : నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో 28వ డివిజన్ పుష్పక్ అపార్ట్మెంట్ లో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, కార్పొరేటర్లు జ్యోతి నర్సింహా రెడ్డి, సుజాత, ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కొడుకు కౌశిక్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పటి నుండి తెలంగాణ రాష్ట్రం తిరుగమన దిశలో పయనిస్తుందన్నారు.బిఆర్ఎస్ చేసిన అభివృద్ధి మినహా కాంగ్రెస్ ప్రభుత్వంలో చేసింది ఏమీ లేదన్నారు. గత పది సంవత్సరాలలో హైదరాబాదు నగరాన్ని కెసిఆర్ విశ్వ నగరంగా తీర్చిదిద్దారన్నారు. అనంతరం డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గం బిజెపి, కాంగ్రెస్ నాయకులకు రాజకీయ పునరావాస కేంద్రంగా మారిందన్నారు. ప్రజా సమస్యలను పక్కన బెట్టి కాంగ్రెస్ పార్టీ రాజకీయాలను చేస్తుందని విమర్శించారు. మే 13వ తేదీన జరిగే పార్లమెంటు ఎన్నికల్లో రాగిడి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించు కోవాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నర్సింహా రెడ్డి,బొర్రా చందు ముదిరాజ్, డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గుడిహత్నూర్ మండల పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన అదిలాబాద్ బిజెపి ఎంపీ అభ్యర్థి గోడం నగేష్





ఆదిలాబాద్ ,ప్రజా దర్బార్, ఏప్రిల్ 27,2024: ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండల కేంద్రంలో బీజేపీ పార్టీ కార్యాలయాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు అదిలాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి గోడం నగేష్.. అనంతరం నూతన పార్టీ కార్యాలయంలో పార్టీ కార్యకర్తలతో సమావేశమయ్యారు..ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేస్తు విజయమే లక్ష్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు..క్షేత్ర స్థాయిలో కేంద్ర ప్రభుత్వ సంక్షేమాలను, అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా ప్రజలలో తీసుకెళ్లాలని తెలిపారు..అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న తరుణంలో జాగ్రత్తలు తీసుకుంటు ప్రచార కార్యక్రమాలలో పాల్గొనాలని కార్యకర్తలకు సూచించారు.. గుడిహత్నూర్ మండల కేంద్రంలో ఇంటింటికి ప్రచారంలో పాల్గొన్న అదిలాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి గోడం నగేష్ . గుడిహత్నూర్ మండల కేంద్రంలో ఇంటింటికి ప్రచార కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు పతాంగే బ్రహ్మానంద్ తో కలిసి పాల్గొన్నారు అదిలాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి గోడం నగేష్.. మండల కేంద్రంలో ఇంటింటికి తిరుగుతు, ఆప్యాయంగా పలకరిస్తూ కమలం పువ్వు గుర్తుకే ఓటు వేయాలని అభ్యర్థించారు.. కేంద్రంలో మళ్లీ బీజేపీ ప్రభుత్వ ఏర్పాటు ఆవశ్యకతను వివరిస్తూ, మళ్లీ నరేంద్రమోదీ ని ప్రధాని చేయడమే లక్ష్యంగా కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.. ఈ కార్యక్రమాలలో అదిలాబాద్ జిల్లా అధ్యక్షులు పతాంగే బ్రహ్మానంద్, పార్లమెంట్ కో కన్వీనర్ మయూర్ చంద్ర,పార్టీ మండల అధ్యక్షులు, పార్టీ మండల బాధ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా శ్రీ మత్ భగవద్గీత మహా యజ్ఞం



పరిగి, ఏప్రిల్ 27(ప్రజా దర్బార్)వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గం కుల్కచర్ల మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయం వద్ద లోక కళ్యాణార్థం శ్రీ మత్ భగవద్గీత మహా యజ్ఞాన్ని హిందూ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కరణం ప్రహ్లాద్ రావు, కెఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ కె శరత్ కుమార్ రెడ్డి, బిజెపి వికారాబాద్ జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి, స్థానిక మాజీ సర్పంచ్ పట్లోల్ల సౌమ్య వెంకట్రామిరెడ్డి, ఘణపూర్ వెంకటయ్య గౌడ్, కాటన్ పల్లి అంజిలయ్య,వార్వాల అంజిలయ్య, మోనా చారి,బిచ్చన్న, కాటన్ పల్లి మహిపాల్, గ్రామస్థులు పాల్గొన్నారు

# మాదిగలను మోసం చేసిన పార్టీలకు బుద్ధి చెప్పండి...




మంథని, ఏప్రిల్ 27, (ప్రజాదర్బార్ ) పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని మాదిగలంతా ఏకమై మనకు హామీలు ఇచ్చి మోసం చేసిన పార్టీల కు బుద్ధి చెప్పాలని స్వతంత్ర అభ్యర్థి కొంకటి లింగమూర్తి మాదిగ పిలుపునిచ్చారు శనివారం మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిజెపి కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు మాదిగలను మోసం చేశాయని మాదిగ రిజర్వేషన్ చేస్తామని ఎన్నికల్లో హామీలు ఇచ్చి ఓట్లు ఓట్లు వేయించుకున్నారే తప్ప హామీలు నెరవేర్చలేదని ఆయన ఆరోపించారు. గత ఎన్నికల్లో ప్రధాని మోడీ మేము అధికారంలోకి వస్తే 100 రోజుల్లోనే మాదిగ రిజర్వేషన్ ప్రకటిస్తామని హామీ ఇచ్చాడని కాంగ్రెస్ పార్టీ ఉషా మెహర కమిషన్ వేసి,కమిషన్ రిపోర్ట్ మాదిగ ఉపకులాలకు అనుకూలంగా ఇచ్చిన కాంగ్రెస్, పది సంవత్సరాలు అధికారంలో ఉండి ఉప కులాలను మోసం చేశారని ఆయన వాపోయారు. బిఆర్ఎస్ పార్టీ దళిత ముఖ్యమంత్రి చేస్తానని దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని కేసీఆర్ మాయమాటలు చెప్పి మోసం చేశారని ఆయన ఎద్దవా చేశారు. కాబట్టి దళితులను మోసం చేసిన పార్టీలను పార్లమెంటు ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని ఆయన పేర్కొన్నారు. మందకృష్ణ మాదిగ బిజెపి పార్టీకి సపోర్ట్ చేయడం హస్యాస్పదమన్నారు.

# దేశంలో శాంతి సుస్థిరంగా నెలకొన్నాలంటే మళ్లీ మోదీనే ప్రధానిగా కావాలి... ఈటల

కూకట్పల్లి, ప్రజాదర్బార్ ప్రతినిధి : దేశంలో శాంతి నెలకొన్నాలన్నా మళ్లీ మోదీనే ప్రధానిగా కావాలనీ ప్రజలు కోరుకుంటున్నారని మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. శనివారం మేడ్చల్ మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని కూకట్ పల్లి అసెంబ్లీ నియోజకవర్గం కేపీహెచ్బీ కాలనీ మంజీర హెూమ్స్ లో ఏర్పాటు చేసిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ పాల్గొన్నారు. ప్రధాని మోదీ కేవలం అయోధ్యలో శ్రీరామ మందిరాన్ని మాత్రమే కట్టి ఓట్లడుగుతున్నారని ప్రతిపక్షాలు విషప్రచారం చేస్తున్నాయి. కానీ ప్రధాని మోదీ నేడు ప్రపంచ స్థాయిలోనే నెంబర్ఒన్ నాయకుడిగా ఎదిగారని, ప్రజలను కన్నబిడ్డల్లా చూసుకున్నారు. కరోనా మహమ్మారి కాలంలో ఇన్నికోట్ల దేశప్రజలందరికీ ఉచితంగా రెండు డోసుల వ్యాక్సిన్ను ఇప్పించారు. గత పదేళ్ కాలంలో భారత పౌరులకు ప్రపంచ స్థాయి గుర్తింపు తెచ్చారు. నేడు నేను భారతీయుడిని అని గర్వంగా చెప్పుకంటున్నారు విదేశాలలో భారతీయులు. ముస్లిం మహిళల కన్నీళ్లకు కారణమయిన త్రిపుల్ తలాక్ను రద్దు చేశారు. జమ్ముకాశ్మీర్లో ఆర్టికల్370 ని రద్దు చేసి, దానినిశాశ్వతంగా భారత్లో అంతర్భాగం చేశారు. భారత్లోని ఇతర ప్రాంతాలలో వలే, కాశ్మీర్ ప్రజలు కూడా స్వేచ్ఛగా, స్వతంత్ర్యంగా జీవించే పరిస్థితి తీసుకువచ్చారు.



# వారసత్వ సంపదను పరిరక్షించుకోవాలి

## - డీహెచ్ఎటీ చైర్మన్ మణికొండ వేదకుమార్



హైదరాబాద్, ఏప్రిల్ 27 (ప్రజా దర్బార్) : అమూల్యమైన ప్రకృతి వారసత్వ సంపదను పరిరక్షించుకోవాలని దక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్(డీహెచ్ఎటీ) చైర్మన్ మణికొండ వేదకుమార్ అన్నారు. ఈ మేరకు శనివారం దక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్(దాట్) సహకారంతో ఐకోమోస్ ఇండియా ఆధ్వర్యంలో శనివారం నది చరిత్రను గుర్తు చేసుకుంటూ మూసీ రివర్ అండ్ హెరిటేజ్ ఇంటర్ ఫేస్ వాక్ నిర్వహించారు. డీహెచ్ఎటీ చైర్మన్ వేదకుమార్ మణికొండ నేతృత్వంలో 60 మందితో కలిసి నది గొప్ప చరిత్రను, ప్రాముఖ్యతను, వైభవాన్ని తిరిగి తీసుకురావడంపై, పౌరసమాజం కూడా మూసీ నది పునరుద్ధరణ కార్యక్రమాల్లో భాగస్వాములు కావడంపై అవసరాన్ని తెలియ చెయటానికై నదీ తీరం వెంబడి ఒక నడకను సాగించారు. ఉస్మానియా జనరల్ ఆస్పత్రి వరకు సాగిన పాదయాత్రలో హైదరాబాద్ చరిత్రను పరిశీలించారు. ప్రకృతి, సంస్కృతి మధ్య ఆకర్షణీయమైన సంబంధాన్ని వివరిస్తూ వాటిని కాపాడుకోవడం యొక్క ప్రాముఖ్యతను చెప్పారు. 1908 నాటి చారిత్రాత్మక వరదలను ప్రస్తావిస్తూ ఆనాటి వరద భాధితుల ప్రాణాలను కాపాడడంలో ప్రాణహిత చింతచెట్టు ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమానికి ఐకోమోస్ ఇండియా కార్యదర్శి నితిన్ సిన్హా, జివిస్వి సూర్యనారాయణ మూర్తి కళాకారులు లక్ష్మీ నారాయణ, గణేష్, ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ హైదర్, డాక్టర్ వసంత శోభ, ఇందిరా కొల్లి, జేబీఆర్ ఆర్కిటెక్చర్ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ ప్రగతి, బిందు భార్గవి, ఖైజర్, రఘు, ఇబ్రహీం తదితరులు హాజరై మాట్లాడారు.

# జిల్లా కేంద్రంలో ఓ కంప్యూటర్ సెంటర్లో షి టీం అవగాహన కార్యక్రమం






ఆదిలాబాద్ ,ప్రజా దర్బార్ , ఏప్రిల్ 27,2025: ఆదిలాబాద్ డివిజన్ షి టీం ఆధ్వర్యంలో అదిలాబాద్ పట్టణంలోని జీనియస్ కంప్యూటర్ సెంటర్ను సందర్శించి అక్కడి కంప్యూటర్ నేర్చుకోవడానికి వచ్చిన విద్యార్థిని విద్యార్థులకు షీటీం విధుల పైన సైబర్ క్రైమ్ పైన అవగాహన కల్పించడం జరి గింది.... ఎవరైనా పోకిరీలుఅమ్మాయిల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన మాట్లాడిన లేదా వాళ్లతో ఫోటోలు దిగే మోసం చేసిన లేదా ఎప్పుడో దిగిన ఫోటోలను మార్ఫింగ్ చేసి వేరే వ్యక్తులకు షేర్ చేస్తానని బెదిరించిన బ్లాక్ మెయిల్ చేసిన ఇబ్బందులకు గురి చేసిన వారి వెంటఎడిన వేదించి సతాయించిన వెంటనే షి టీం నెంబర్ 8712659953కి కాల్చేయాలని సూచనలు ఇవ్వనైనది, వివరించనైనది ఫిర్యాదు చేయాలని కోరనైనది ఎవరైనా బాధితులు డబ్బు రూపకంగా నష్టపోయిన యెడల వెంటనే సైబర్ క్రైమ్ నెంబర్ 1930 కాల్ చేయాలని,మైనర్ అమ్మాయిలకు పెళ్లిళ్ల ఎక్కడైనా జరిగినచో చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కాల్ చేయాలని 100 కి కాల్ చేయాలని మరియు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ యువకులు కావచ్చు ,పురుషులు కావచ్చు, అమ్మాయిలకు గాని ,స్త్రీలకు గాని యువతులకు ,గాని ఉద్దేశపూర్వకంగా మాటిమాటికి తాకినా ముట్టిన లేదా ముట్టడానికి తాకడానికి ప్రయత్నం చేసిన కూడా చట్టరీత్యా నేరమని వివరించనైనది. .విద్యార్థులు అమ్మాయిల జోలికి వెళ్లి పొరపాటున చిన్నకేసైనా కూడా గవర్నమెంట్ జాబ్ రాదని తెలుపనైనది. ఇలాంటి చర్యలకు పాల్పడినచో చట్టరీత్య చర్యలు తప్పవు వివరించనైనది ఇట్టి ప్రోగ్రాంలో విద్యార్థులు 68 మరియు షి టీం బృందం ఇన్చార్జి బి సుశీల మరియు సత్యమోహన్లు పాల్గొన్నారు.

## గంజాయి,మద్యంపై ఉక్కుపాదం ...ఏకకాలంలో జిల్లా వ్యాప్త దాడులు ...రాష్ట్ర సరిహద్దులో పటిష్ట తనిఖీలు ...గంజాయి,మద్యం,నగదు స్వాధీనం ...జిల్లా ఎస్పీ జానకి షర్మిల



నిర్మల్,ఎప్రిల్ 27(ప్రజాదర్బార్,ప్రతినిధి)నిర్మల్ జిల్లాలో యువత మద్యానికి, మత్తుకు బానిసై జీవితాలను సర్వనాశనం చేసుకుంటున్నారని, వీటి పై అనేక ఫిర్యాదులు వస్తున్నాయని జిల్లా ఎస్పీ జానకి షర్మిల అన్నారు. శనివారం జిల్లా వ్యాప్తంగా ఏకకాలంలో దాడులను నిర్వహించి పెద్ద మొత్తంలో గంజాయి,మద్యం,రేషన్ బియ్యం, నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ప్రధానంగా యువత మత్తుకు బానిసై అసాంఘిక కార్యకలా పాలకు పాల్పడుతున్నారని, దీంతో వారి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని అన్నారు. మత్తుకు బానిసైన యువత పట్ల వారి కుటుంబ సభ్యులు దృష్టి సారించాలని కోరారు. మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో గట్టి నిగాను ఏర్పాటు చేశామని, గంజాయి, మద్యం బాటిల్లు మహారాష్ట్ర నుండి జిల్లాకు సరఫరా చేస్తున్నారని, వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు సరఫరా చేస్తున్న వారిపై పిడి యాక్ట్ కింద కేసులు నమోదు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు.మత్తు పదార్థాల నియంత్రణ కోసం జిల్లాలో ప్రత్యేక టీమును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల యువత ఆరోగ్యం చెడిపోవడంతో పాటు భవిష్యత్తు నాశనమవుతుందని అన్నారు. నిర్మల్ పట్టణంలోని వైయస్సార్ కాలనీ అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారిందని అన్నారు. ఈ ప్రాంతంపై ప్రత్యేక ఉంచామని అటువంటి వారిపై చట్టం పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. దాడుల్లో జిల్లా వ్యాప్తంగా గంజాయి గుడుంబా మద్యం రేషన్ బియ్యం నగదును స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ దాడుల్లో డి.ఎస్.పి గంగారెడ్డి, సిఐలు అనిల్, శ్రీనివాస్, రాజారెడ్డి, మల్లేష్ ,నవీన్ ఎస్సైలు సాయి కుమార్, సుమాంజలి, సుమలత, అశోక్, రవీందర్ గౌడ్, షరీఫ్, గణేష్ ,ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ లతోపాటు పలువురు పోలీసులు, ఇతర జిల్లా సిబ్బంది పాల్గొన్నారు.







## విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలి



పరిగి,ఏప్రిల్ 27(ప్రజా దర్బార్)చేవెళ్ల పార్లమెంటు బిజెపి అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని కెఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ కె శరత్ కుమార్ రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. శనివారం వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గం కుల్కచర్ల మండల కేంద్రంలో,మండల పరిధిలోని చాపల గూడెం గ్రామాలలో కొండా విశ్వేశ్వర్ రెడ్డికి మద్దతుగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ గ్రామ పంచాయతీలకు నేరుగా నిధులు మంజూరు చేసి, చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు బిజెపి అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు. కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపుకు ప్రతి ఒక్కరు సహకరించి భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.

## శామీర్ పేట చెరువులో పడి వ్యక్తి మృతి...



శామీర్ పేట,ఏప్రిల్ 27(ప్రజాదర్బార్):శామీర్ పేట చెరువులో పడి ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... శామీర్ పేట చెరువు పరిసర ప్రాంతాల్లో మృతదేహం పడివుందని స్థానికుల సమాచారంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతుడిని వెస్ట్ మారేడ్ పల్లి కి చెందిన బత్తుల కుమార్ (45) ఆటో డ్రైవర్ గా గుర్తించారు. కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు నిర్వహిస్తున్నారు.

## నార్నూరు మండలం లోని పలు గ్రామాల్లో స్వీప్ కార్యక్రమం

నార్నూర్,ప్రజా దర్బార్ , ఏప్రిల్ 27,2024: ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండల పరిధిలో ...భారత ఎన్నికల సంఘం ఆదేశానుసారం... అదిలాబాద్ జిల్లా కలెక్టర్ ఏర్పాటు చేసిన స్వీప్ (ఎస్.వి.ఈ.ఈ) (సిస్టమాటిక్ ఓటర్స్ ఎలక్టోరల్ అండ్ ఎడ్యుకేషన్ పార్టిసిపేషన్ ప్రోగ్రాం) ఎన్నికల ప్రచార రథం ద్వారా నార్నూర్ మండలం లో నీ వివిధ గ్రామాల్లో నర్నూరు , భీంపూర్, కొత్తపల్లి , మల్కుగూడ, మాలెపూర్, మాలంగి,లలో ఓటు హక్కు వినియోగించుకోవాలని ప్రచారం నిర్వహించారు.

# మోడీ పథకాలే బిజెపి గెలుపుకు నాంది

## - కాంగ్రెస్ కుటుంబపాలనతో ప్రజలు విసిగిపోయారు
## - దేశంలో ఖమ్మం చరిత్ర సృష్టించబోతుంది
## - విలేకరుల సమావేశంలో బిజెపి జాతీయ నాయకులు తమిళనాడు, కర్ణాటక ఇంచార్జి పొంగులేటి సుధాకర్ రెడ్డి



ఖమ్మం ప్రతినిధి, ఏప్రిల్ 27 (ప్రజాదర్బార్) : ఢిల్లీలో తల్లి, కొడుకు తెలంగాణలో కాంగ్రెస్ కుటుంబ పాలనలతో ప్రజలు విసిగిపోయారని, మోడీ ప్రవేశపెట్టిన పథకాలే బిజెపి గెలుపుకు నాంది పలుకుతాయని, దేశంలో ఖమ్మం చరిత్ర సృష్టించబోతుందని బిజెపి జాతీయ నాయకులు తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల ఇంచార్జి పొంగులేటి సుధాకర్ రెడ్డి అన్నారు. ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావుతో కలిసి ఆయన మాట్లాడారు. ఢిల్లీలో తల్లి, కొడుకు పాలన, తెలంగాణలో కుటుంబపాలనతో ప్రజలు విసిగిపోయారని, మాయమాటలతో తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఇక కాంగ్రెస్, బీఆర్ఎస్ ఆటలు సాగవని బిజెపికి ఓటు వేస్తే మోడీకి వేసినట్లేనని అన్నారు. ఈ గడ్డ మీద పుట్టిన బిడ్డ తాండ్ర వినోద్ రావు గెలుపు జిల్లా అభివృద్ధికి ఉపయోగపడుతుందన్నారు. దేశంలో 400 సీట్లు పైగా బిజెపి గెలవబోతుందని మోడీ ప్రవేశపెట్టిన పథకాలే బిజెపి గెలుపుకు నాంది అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను గాలికి వదిలేసిందని, జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉండి వారి కుటుంబాలు సీటు ఇప్పించుకోవడం కోసం విశ్వ ప్రయత్నాలు చేసి, నిన్నటివరకు అభ్యర్థి కోసం కొట్లాడుకున్న వీరు ప్రజా సమస్యల పరిష్కరిస్తారా... అని ఎద్దేవాచేశారు. వారికి పదవులే ముఖ్యమని ప్రజలతో సంబంధం లేదన్నారు. కానీ బిజెపి ప్రజలతో మమేకమై ఉంటుందని, ప్రజా క్షేత్రంలో ఓడిన గెలిచిన ప్రజల మధ్యన బీజేపీ నాయకులు ప్రజా సమస్యలపై పోరాడుతారన్నారు. అభ్యర్థి వినోద్ రావు మాట్లాడుతూ.. ప్రచారంలో ఎక్కడికి వెళ్లినా కూడా ఈ గడ్డ బిడ్డగా ఆశీర్వదిస్తున్నారని, తప్ప కుండా బిజెపికి ఓటు వేసి గెలిపిస్తామని ప్రజలు హామీ ఇస్తున్నారని, వారి మాటలు వింటుంటే చాలా సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్ కుమ్ములాటలు, టిఆర్ఎస్ పని అయిపోయిందని ఆ పార్టీలను చూసే పరిస్థితి లేదని పేర్కొన్నారు. తప్పకుండా ఈసారి కమలం ఖమ్మం లో గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు, అల్లిక అంజయ్య, కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ, అనంత్ ఉపేందర్ గౌడ్, శ్యామ్ రాథోడ్, నున్నా రవి, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహం శ్రీనివాస్ గౌడ్‌కు డాక్టరేట్ ప్రధానం..




ప్రజా దర్బార్, పెద్ద శంకరంపేట ంటర్నేషనల్ పీస్ యూనివర్సిటీ గ్లోబల్ అక్రిడిటేషన్ కౌన్సిల్ జర్మనీ వారు ఊటీలో నిర్వహించిన కార్యక్రమంలో విగ్రహం రామా గౌడ్ పీపుల్స్ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ మాజీ ఎంపీపీ విగ్రహం శ్రీనివాస్ గౌడ్ కు ట్రస్టు ద్వారా ప్రజలకు అందించిన సామాజిక సేవలకు గుర్తింపుగా ఇంటర్నేషనల్ పీస్ యూనివర్సిటీ కౌన్సిల్ జర్మన్ ద్వారా గౌరవ డాక్టర్ ఆఫ్ సోషల్ సర్వీస్ను విగ్రహం శ్రీనివాస్ గౌడ్ కు అందజేశారు.. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ డాక్టరేట్ ను ప్రధాన చేయడం సంతోషంగా ఉందని కీర్తిశేషులు విగ్రహం రామా గౌడ్ ప్రజలకు చేసిన సేవలను స్ఫూర్తిగా తీసుకొని మరిన్ని కార్యక్రమాలు చేపడతామని అన్నారు ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు విగ్రహం అనీష్ గౌడ్ , చేనేత సహకార సంఘం మాజీ చైర్మన్ మహంకాళి కృష్ణమూర్తి, లోకేష్ , సిద్దు అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..

# ప్రలోభాలను అరికట్టే విధంగా ఎన్నికల్లో నిఘా

## రాయపర్తి ఎన్నికల చెక్పోస్టును తనిఖీ చేసిన వ్యయ పరిశీలకులు ఏ.దిలీబన్

వరంగల్ ప్రతినిధి (ప్రజాధర్బార్) ఏప్రిల్ 27 లోకసభ ఎన్నికలు సజావుగా సాగే విధంగా ప్రలోభాలను నివారిం చేందుకు గట్టి నిఘాను ఉంచాలని కేంద్ర ఎన్నికల వ్యయ పరిశీలకులు ఏ. దిలీబన్ పేర్కొన్నారు. శనివారం వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధి పాలకుర్తి అసంబ్లీ సెగ్మెంట్ లోని రాయపర్తి మండలం కిష్టాపూర్ వద్ద ఏర్పాటుచేసిన చెక్ పోస్టు, తోర్రుర్ మిల్క్ సెంటర్ వద్ద గల చెక్ పోస్టులను దిలిబన్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేసారు. చెక్పోస్టులలో రికార్డులను పరిశీలించారు. అనంతరం తోర్రుర్ లోని ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ కార్యాలయాన్ని సందర్శించి రికార్డ్ లను పరిశీలించి గత మార్చి16 ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినప్పటి నుండి నమోదు చేసిన కేసులు, బైండోవర్ గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెక్ పోస్ట్ లో తనిఖీ చేయు నిఘా సిబ్బంది 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఏవైనా ఎన్నికలకు సంబందించిన డబ్బు,మద్యం, గిఫ్ట్స్ తరలించినా వెంటనే అధికారులు సీజ్ చేయాలనీ సూచించారు. ఎన్నికలకు సంబందించిన పోటీ చేయు అభ్యర్థులు ఖర్చులు ఎప్పటికప్పుడు జమ రిజిస్టర్ లో నమోదు చేయాలనీ కోరారు. అనుమతులు పొందిన వాహనాలను మాత్రమే ప్రచారానికి ఉపయోగించాలని తెలిపారు. అనుమతులు లేకుండా అభ్యర్థులు సభలు, ర్యాలీలు నిర్వహించ రాదని,నిబంధనలు అతిక్రమిస్తే ఎన్నికలు చట్టాలు అమలు చేస్తామని హెచ్చరించారు.



ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ అసిస్టెంట్ కమిషనర్ నాగేందర్ రావు, స్టేషన్ ఇంచార్జి శ్రీనివాస్, ఎస్ ఐ లు తిరుపతి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# అపార్ట్మెంట్స్ వాసులతో ఈటెల ముఖాముఖి

కూకట్పల్లి, ప్రజాదర్బార్ ప్రతినిధి : కూకట్ పల్లి నియోజకవర్గంలోని పలు అపార్ట్మెంట్స్ లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావుతో కలిసి శనివారం మల్కాజిగిరి లోక్ సభ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ విస్తృతంగా పర్యటించారు. నియోజకవర్గంలోని ఇందు ఫార్ర్చ్యాన్ అపార్టుమెంట్స్, మంజీర మెజిస్టిక్, మంజీర ట్రినిటీ హోమ్స్, ఎన్.ఎస్.ఎల్ సుశాంత అపార్ట్మెంట్స్ లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. అనంతరం వసంత్ నగర్ లో సీనియర్ నాయకులు కలి శారు. కూకట్ పల్లి డివిజన్ లోని మైత్రీనగర్, సాయి బాబా నగర్ లో గల వివిధ అసోసియేషన్ స భ్యులతో మాటమంతి నిర్వహించారు. తదనంతరం ఫతేనగర్లో గల సీనియర్ నాయకులను కలిశారు. ఆ తర్వాత పీఎన్ఎం స్కూల్ లో ఐటీ ప్రొఫెషనల్స్ తో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రజల మద్దతు భారతీయ జనతా పార్టీకే ఉందని అన్నారు. ప్రపంచ దేశాల్లో విశ్వగురువుగా భారతదేశం ఎదిగిందని అన్నారు.



# కాంగ్రెస్ పార్టీ లో చేరికలుమల్లురవి ని భారీ మెజారిటీతో గెలిపించాలి

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోతిలాల్ నాయక్

వెల్దండ ఏప్రిల్ 27 (ప్రజాదర్బార్ :) వెల్దండ కల్వకుర్తి మండలాలకు సంబంధించిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం కేసీఆర్ గార్డెన్లో ఏర్పాటు చేశారు. ఈ సమా వేశానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు రవి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హాజర య్యారు. ఈ సమావేశంలో వెల్దండ మండలానికి చెందిన మాజీ సర్పంచులు రాములు భక్యా నాయక్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరిని కాంగ్రెస్ కండవా కప్పి సాద రంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోతిలాల్ నాయక్ మాట్లాడాతూ .కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించడానికి కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కార్యకర్తలకు ఆయన సూచించారు.



# పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అధికారులు విధులు నిర్వహించాలి

## - జనరల్ అబ్జర్వర్ డాక్టర్ ఎం.ఎస్ ప్రియాంక శుక్ల




మేడ్చల్ జిల్లా,కలెక్టరేట్, ఏప్రిల్27(ప్రజాదర్బార్): పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా ఎన్నికల నియమ నిబంధనలను అనుసరించి జిల్లాలో నోడల్ అధికార్లకు, పోలీస్ అధికారులు తమరికి కేటాయించిన విధులను సమన్వయం చేసుకుంటూ ఎన్నిక విధులు ప్రశాంతంగా నిర్వహించాలని జనరల్ అబ్జర్వర్ డాక్టర్ ఎం.ఎస్. ప్రియాంక శుక్లా అన్నారు. శనివారం రోజు కలెక్టరేట్ లోని కలెక్టర్ వి సి హాల్ లో జరిగిన సమావేశం లోపోలీస్ అబ్జర్వర్ డాక్టర్ రామేశ్వర్ సింగ్, వయ్యప రిశీలకులు మనోజ్ అలోయిస్ లక్రా, ధృవ్ భోళా జిల్లా ఎన్నికల అధికారి, గౌతమ్ ఎన్నికల పోలింగ్ సరళి గురించి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా పరిశీలకు లకు వివరించారు. అధికారులు ఈ సమా వేశం పాల్గొన్నారు. మేడ్చల్ మల్కాజ్గిరి నియోజకవర్గం లో స్వేచ్ఛగా శాంతియుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు కృషి చేస్తున్నారు అని అన్నారు. ఎస్ ఎస్ టి , ఎఫ్ ఎస్ టి , వి ఎస్ టి , అకౌంటింగ్ టీం, ఎం ఎం సి , ఎక్సైజ్ సభ్యులు సమర్థవంతంగా భాధ్యతలు నిర్వహించాలని జనరల్ అబ్జర్వర్ ఆదేశించారు. ఎఫ్ ఎస్ టి ,ఎస్ఎస్ టి, వి వి టి , వి ఎస్ టి, ఎం సి ఎం సి, ఎం ఎసి ఎం సి ,నోడల్ అధికారులు సమన్వయము చేసుకుంటూ పని చేస్తున్నారు అని ఎన్నికల అధికారి, గౌతమ్ తెలిపారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో మొత్తం 3779596 ఓటర్లు ఉన్నారని , జిల్లా లో ఫ్లైయింగ్ స్క్వాడ్ టీములు 24 /7 పర్యవేక్షణ చేస్తుంటారని తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున రాజకీయ పార్టీలు అభ్యర్థులు చేసే ప్రతీ ఖర్చును ఎప్పటికప్పుడు నమోదు చెయ్యాలని అధికారులకు ఆదేశించారు. డి సీ పి పద్మ పోలీస్ అబ్జర్వర్ కి వివరిస్తూ ఎన్నికల విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బందికి ఇప్పటికే బ్రీఫింగ్ ఇవ్వడం జరిగింది అన్నారు . పోలీస్ యంత్రంగం సిద్ధంగా ఉందన్నారు. ఎన్నికలకు సంబంధించి గుర్తించిన రూట్లో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించడం జరిగిందని, సరిహద్దు చెక్ పోస్టులలో ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో పూర్తి నిఘాతో నిరంతరం తనిఖీ లు చేపడుతున్నామని అన్నారు. పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని , తనికీలు ముమ్మరంగా చేయడం జరిగిందన్నారు. ఎం ఎం సి కమిటీ ద్వారా చెల్లింపుల వార్తలను గుర్తించడం ప్రచురణ ముందస్తు అనుమతులు లేకుండా ప్రకటనలను ప్రచారం చెయ్యడం, సంబంధిత అభ్యర్థి ప్రచార వ్యయంలో వాటిని లెక్కించడం, సోషల్ మీడియా లో అభ్యర్థులు రాజకీయ పార్టీ ప్రకటనల వంటివి సకాలంలో ఆమో దిస్తూ , మంజూరు చెయ్యాలని సూచించారు. పోలింగ్ స్టేషన్ పరిధిలో ఓటర్ స్లిప్పులను ఓటర్లందరికి పంపిణి జరిగేలా చూడాలన్నారు. ఎన్నికల నియమ నిబంధ నలను ఉల్లంఘించడంపై సమర్థవంతమైన చర్య తీసుకో డానికి సాధారణ ప్రజలు సి " విజిల్ యాప్ ను ఉ పయో గించవచ్చని తెలిపారు. ఈ యాప్ మోడల్ కోడ్ అఫ్ కండక్ట్ కి సంబంధించిన ఫిర్యాదులను కేవలం 100 నిమిషాలలో పరిష్కరిస్తామని చెప్పారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ అభిలాష్ అభినవ్, డి సీ పి,నిఖిత పంత్, డి సీ పి పద్మ, అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య, విజేందర్ రెడ్డి, డి ఆర్ ఓ హరిప్రియ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పేదలకు ఆపత్కాలంలో అండగా కెఎస్ఆర్ ట్రస్ట్



పరిగి,ఏప్రిల్ 27(ప్రజా దర్బార్):పేద ప్రజలకు ఆపత్కాలంలో కెఎస్ఆర్ ట్రస్ట్ అండగా ఉంటుందని కెఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ కె శరత్ కుమార్ రెడ్డి అన్నా రు. శనివారంవికారాబాద్ జిల్లా పరిగి నియోజక వర్గం కుల్కచర్ల మండల పరిధిలోని చాపలగూడెం గ్రామానికి చెందిన చిట్టెల లక్ష్మయ్య గత కొద్ది రోజుల క్రితం చౌడపూర్ నుండి కుల్కచర్ల వస్తుండగా గండి చెరువు దగ్గర గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడం జరిగింది. ఈ ప్రమాదంలో ఒక చెయ్యి, కాలు విరిగిన విషయాన్ని తెలుసుకొని బాధితుని ఇంటికి వెళ్లి పరామర్శించి వైద్య ఖర్చుల కోసం ఆర్థిక సహాయం అందించి కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చాపల గూడెం గ్రామ మాజీ సర్పంచ్ గండి లక్ష్మయ్య,కనిమోని నర్సింలు, బసప్ప,కొండ అంజి,గోపాల్,కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల బకాయి జీతాలు వెంటనే చెల్లించాలి

## సిఐటియు రాష్ట్ర గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్

శామీర్ పేట,ఏప్రిల్ 27(ప్రజా దర్బార్) : గ్రామపం చాయతీ కార్మికులకు గత ఐదు నెలలుగా వేతనాలు చెల్లించడం లేదని సిఐటియు రాష్ట్ర గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ అన్నారు. శనివారం శామీర్ పేట మండలం అలియాబాద్ లోని సిఐటియు కార్యాలయంలో జి ల్లా ఉపాధ్యక్షుడు కిష్టప్ప అధ్యక్షతన మండల కమిటీ సిఐటియు జిల్లా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ... జిల్లాలో గ్రామ పంచాయతీ కార్మికు లకు గత ఐదు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని, కార్మికులు చాలా ఇబ్బం దులు ఎదుర్కొంటున్నార న్నారు. గ్రామపంచాయతీ కార్మికుల జీతాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చే శారు. మే డే రోజున కార్మికులు అందరూ గ్రామ పంచాయతీ ఆఫీస్ ముందు మేడే జెండా ఎగిరేయా లని తెలిపారు. అనంతరం జరిగే సమావేశంలో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎం కిష్టప్ప కొరారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు నర సింహ, ఆరోగ్యం, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# శేరిలింగంపల్లిలో ఘనంగా బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

శేరిలింగంపల్లి, ప్రజాదర్బార్ ప్రతినిధి : శేరిలింగంపల్లి డివిజన్ లోగల గిడ్డంగి లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయ ఆవరణలో బీఆర్ఎస్ పార్టీ 24వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ముఖ్య అతిథులుగా హాజరైన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఆధ్వర్యంలో అట్టహాసంగా జరిపారు. ఆవిర్భావ వేడుకలను పురస్కరించుకొని కార్పొరేటర్ సమక్షంలో శేరిలింగంపల్లి డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్ చే గులాబీ జెండాను ఎగురవేశారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ 2001 ఏప్రిల్ 27న తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆవిర్భవించిన బీఆర్ఎస్ పార్టీ నేటికీ 23 ఆవిర్భావ దినోత్సవాలు పూర్తి చేసుకుందని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ స్వరాష్ట్ర సాధన కొరకై ఏర్పడిన బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకొని ఇటు సంక్షేమంలోనూ అటు అభివృద్ధిలోనూ దేశంలోని కేసీఆర్ గారి హాయంలో అన్ని రాష్ట్రాల కంటే కూడా అగ్రగామిగా నిలవడం అనేది గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రాజేశ్వరమ్మ, సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి, గోపాల్ యాదవ్, వార్డ్ మెంబర్ శ్రీకళ, వార్డ్ మెంబర్ రాంబాబు, వార్డ్ మెంబర్ పర్వీన్ బేగం, పిల్లి యాదగిరి, సుధాకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, రవీందర్, సయ్యద్ నయీమ్, సత్యనారాయణ, మహేష్ చారీ, సయ్యద్ రహీం, ఆశిష్ సింగ్, విజయ్ సింగ్, ముకేశ్ సింగ్, కృష్ణ గౌడ్, నర్సింహా, దస్తగీర్, నటరాజ్, సురేందర్, జార్జ్, మోహన్




రావు, షఫీ మహిళా నాయకురాళ్లు చంద్రకళ, శశికళ, సుజాత, రజిని, కుమారి, రమాదేవి, శశికళ, సుధారాణి, లక్ష్మి, గౌసియా, కళ్యాణి, జయమ్మ, రమా, సుజాత, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో గంజాయి మత్తులో బెట్టింగు లో చిత్తవుతున్న యువత...

మాడుగుల ఏప్రిల్ 27 ( ప్రజా దర్బార్)నూనుగు మీసా ల వయసులో తండ్రులు కష్టపడి సంపాదించిన ఆస్తులతో కొంతమంది యువత జల్సాలకు అలవాటు పడగా, మరి కొంతమంది ఉన్నత స్థానంలో ఉన్న స్నేహితులతో సోపతి చేసిన నిరుపేదలు సైతం బెట్టింగ్లలో డబ్బులు లేకున్నా అప్పులు చేసి సర్వం కోల్పోతున్న పట్టించుకోవాల్సిన పోలీస్ యంత్రాంగం ప్రలోభాలకు లొంగి చర్యలు తీసుకోకపోవడంతో మండలంలో యువత చెడుదారుల్లో వెళ్లి చిత్తవుతు న్నారు. మాడుగుల మండలంలో అనేక గ్రామాలలో గంజాయి మత్తు తోపాటు క్రికెట్, పేకాట మరియు ఇతరత్రా బెట్టింగ్లలో యువత అప్పుల ఊబిలో కూ రుకొని తమ పేరు మీద ఉన్న వ్యవసాయ పొలాలను బెదిరింపులకు తలొగ్గి రిజిస్ట్రేషన్లు చేసి ఇంట్లో గొడవలు పడుతున్న వారి సంఖ్య కోకొల్లలు. ఇటీవల మండలంలోని ఫిరోజ్ నగర్, మాడుగుల, అప్పారెడ్డి పల్లి, బ్రాహ్మణ పెల్లి, ఇర్విన్, నాగిళ్ల, కొలుకులపల్లి తదితర గ్రామాలలో బెట్టింగ్ మోసాలలో ఇరుక్కొని యువత నానా అగచాట్లు పడుతున్నట్లు సమాచారం. స్నేహితులుగా ఉన్నవారే బెట్టింగులకు ప్రోత్సహిస్తూ హైదరాబాద్ కేంద్రంగా డబ్బులను ఇస్తూ నూటికి పది రూపాయల చొప్పున మిత్తి రాయించుకొని ఒత్తిడి తీసుకువచ్చి కొంతమంది భయభ్రాంతులకు గురి చేస్తూ భూములను రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్నట్లు విశ్వ నీయ సమాచారం. మండలంలో మూడు పూలు ఆరు కాయలుగా విరజిల్లుతున్న గంజాయి మత్తు మరియు బెట్టింగ్ మోసాలలో పోలీస్ యంత్రాంగం చొరవ చూపి చిత్తవుతున్న యువతను బెట్టింగ్ ప్రోత్సాహకుల నుండి కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

# రంజిత్ రెడ్డిని నేను క్షమించాను...మీరు క్షమించండి...

## చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డిని గెలిపించండి
## అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్





వికారాబాద్ జిల్లాప్రతినిధి, ఏప్రిల్27(ప్రజాదర్బార్ ):నా ఓటమి కోసం పని చేసిన రంజిత్ రెడ్డిని నేను క్షమించాను,మీరు క్షమించండి.బీఆర్ఎస్ పార్టీలో ఉన్నప్పుడు రంజిత్ రెడ్డి అధిష్టానం చెప్పినట్లు చేశారని,కాంగ్రెస్ అధిష్టానం ఇప్పుడు రంజిత్ రెడ్డిని చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నిర్ణహించిందని ఆయనే మనం సపోర్ట్ చేసి గెలిపించుకోవాల్సిన బాధ్యత కాంగ్రెస్ నాయకులపై ఉందని అసెంబ్లీ స్పీకర్,వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శనివారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని క్లబ్ ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ముఖ్య కార్యకర్తల జిల్లా స్థాయి సమావేశం ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు యాదగిరి ఆధ్వర్యంలో జరుగగా ఈ సమావేశానికి రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ... రంజిత్ రెడ్డి పార్టీ కార్యకర్తల కోసం పనిచేస్తారని ఆపదలో ఉన్న ప్రజలకు అండగా ఉంటారనే ఆలోచించి అధిష్టానం చేవెళ్ల అభ్యర్థిగా రంజిత్ రెడ్డి పేరును ఖరారు చేసిందన్నారు. రంజిత్ రెడ్డికి భారీ సంఖ్యలో మెజార్టీ ఇవ్వాలని, కుటుంబ సభ్యులకు కూడా ఓట్లు వేసేలా కార్యకర్తలు నాయకులు పనిచేయాలని తెలిపారు.దళితులకు మోడీ చేసింది ఏమి లేదని,3వ సారి మోడీ బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చి మనుధర్మ సిద్ధాంతాన్ని దేశంలో అమలు చేస్తారని ఆరోపించారు. ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం తో మాట్లాడుతూ... బిజెపి మాలలకు మాదిగలకు చిచ్చుపెట్టి రాజకీయం చేస్తుందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే మాల మాదిగ ఉప కులాలకు కార్పొరేషన్ చైర్మన్స్ ని నియమించిందని చెప్పారు. దేశంలో బిజెపిని పాతరేద్దామని, కాంగ్రెస్ పార్టీకి జై కొట్టాల్సిన అవసరం ఉందన్నారు. చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు రాజు, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బక్కని యాదగిరి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిగులపల్లి రమేష్, పెండ్యాల అనంతయ్య తదితరులు ఉన్నారు.

# పోలింగ్ శాతం పెంచేలా మెప్మా సిబ్బంది కృషి చేయాలి

## కేఎంసి సెమినార్ హాల్లో స్వీప్ -2024 కార్యక్రమం
## సెమినార్ హాల్ నుంచి కళాశాల ప్రధాన ద్వారం తోరణం వరకు ర్యాలీ






వరంగల్ (ప్రజాధర్బార్) ఏప్రిల్ 27 పోలింగ్ శాతం పెంచడానికి శక్తి వంచన లేకుండా మెప్మా సిబ్బంది కృషి చేయాలని వరంగల్ జిల్లా స్వీప్ నోడల్ అధికారి భాగ్యలక్ష్మి అన్నారు. లోక్ సభ ఎన్నికల నేపథ్యం లో 15-వరంగల్ లోక్ సభ నియోజక వర్గ పరిధి 106%-%వరంగల్ (తూర్పు) నియోజక వర్గానికి సంబందించి శనివారం స్వీప్-2024 అవగాహన కార్యక్రమం కాకతీయ మెడికల్ కళాశాల సెమినార్ హాల్లో ఆర్ పి లకు అవగాహన కోసం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి బల్దియా అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్ తో కలిసి పాల్గొన్నారు. అనంతరం సెమినార్ హాల్ నుండి మెడికల్ కళాశాల ప్రధాన ద్వారం కాకతీయ కళా తోరణం వరకు ఎన్నికల అవగాహన ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా నోడల్ అధికారి మాట్లాడుతూ.. వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఓటర్లలో చైతన్యం తేవడానికి పోలింగ్ శాతం పెంచడం కోసం కళాజాత బృందాల సహకారంతో ఆట పోటీలు రంగోలి పోటీలు, మెహందీ, మొగ్గుల పోటీలు వంటి కార్యక్రమాల ద్వారా ప్రజల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నామని అన్నారు. ఆర్ పి లకు క్షేత్రస్థాయిలో ప్రజలతో సత్సంబంధాలు ఉంటాయని, ఓటరు స్లిప్పులు అందజేసే ప్రక్రియ లో భాగంగా ఓటు హక్కు ప్రాధాన్యతను వివరించి వారిని పోలింగ్ కార్యక్రమం లో భాగస్వాములను చేయాలని కోరారు. బల్దియా అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్ మాట్లాడుతూ.. లోక్ సభ ఎన్నికల నేపద్యంలో మెప్మా సిబ్బంది ప్రధానంగా ఆర్ పి లు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించడానికి వీలు లేదని, వివిధ రాజకీయ పార్టీలు నిర్వహించే ఎన్నికల ర్యాలీలలో సమావేశాలు పాల్గొనడానికి అనుమతి లేదని,ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే ఎన్నికల నిబంధనల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.అనంతరం ఆర్ పి లతోపాటు అధికారులు సిబ్బంది చేత ఎన్నికల ప్రతిజ్ఞ చేపించారు. ఈకార్యక్రమంలో పిడబ్ల్యుడి జిల్లా నోడల్ అధికారి సత్యవాణి, మెప్మా పిడి బద్రు నాయక్, వరంగల్ (తూర్పు) నియోజకవర్గ స్వీప్ నోడల్ అధికారి కోలా రాజేష్ కుమార్, డిప్యూటీ కమిషనర్ రవీందర్, తహసిల్దార్ లు ఇక్బాల్, నాగేశ్వరరావు టి ఎం సి రమేష్, మెప్మా సీఈవోలు తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

యాదాద్రి(బీబీనగర్)ఏప్రిల్ 27(ప్రజాదర్బార్) మండల పరిధిలోని రుద్రవెల్లి గ్రామంలో నూతనంగా ప్రతిష్టించిన మల్లన్న స్వామి ఆలయాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మల్లన్న స్వామి ఆశీస్సులు ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి, నాయకులు గోలి పింగళ్ రెడ్డి, ఫోటోల శ్యామ్ గౌడ్, మెట్టు శ్రీనివాస్ రెడ్డి, దండం ప్రభాకర్, అశోక్ రెడ్డి, రాజేందర్, కాటం జంగయ్య, గండు శ్రీశైలం, కాటం మైసయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రామ్ కొండల్, బద్దం వాసుదేవ రెడ్డి, బుయ్య సంతోష్ గౌడ్, అరిగే శ్రీధర్, పర్వతం కుమార్ యాదవ్, ఎలుగల నరేందర్, జస్వంత్ రెడ్డి, కర్షక నవీన్, పాండాల శ్రీనివాస్, గండు కుమార్, గంట జంగారెడ్డి, జోసపాటి శ్రీనివాస్, ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ అధికారులు ఉన్నది ప్రజల సమస్యలు తీర్చడానికే

## -తాగునీటి సమస్య ఉంటే వెంటనే స్పందించాలి.
## -ఎంపీఓ వెంకటేశ్వరరావు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ విజయకృష్ణ



పినపాక, ఏప్రిల్ 27, (ప్రజాదర్బార్)ప్రస్తుతం వేసవిని దృష్టిలో ఉంచుకొని అన్ని గ్రామ పంచాయతీలలో తాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి సారించాలని , అశ్రద్ధ వహిస్తే చర్యలు తప్పవని పినపాక ఎంపీఓ వెంకటేశ్వరరావు సూచించారు. శనివారం ఆర్డబ్ల్యూఎస్ ఏఈ విజయకృష్ణతో కలిసి పినపాక మండలం జగ్గారం, వెంకటరావుపేట, పాండురంగాపురం, దుగినేపల్లి, ఈ. బయ్యారం గ్రామపంచాయతీలలో ఆయన పర్యటించారు. గ్రామస్తుల నుండి తాగునీటి సమస్య వస్తుందని ఫిర్యాదు వస్తే వెంటనే స్పందించాలని సెక్రటరీలకు సూచించారు. దుగినేపల్లి బ్రిడ్జి గుంపు ప్రాంతంలో, డబల్ బెడ్ రూమ్ ఇళ్ల సమీపంలో తాగునీటి సమస్య ఉందని గ్రామస్తులు తెలపగానే వెంటనే స్పందించి ఆ ప్రాంతానికి వెళ్లారు. సమస్య ఉందని తెలిపిన స్పందించని గ్రామపంచాయతీ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యపై వెంటనే స్పందించాలన్నారు. డబల్ బెడ్ రూమ్ ఇళ్ల ప్రాంతంలో ప్రజలతో మాట్లాడి సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. కచ్చితంగా తాగునీరు అందించే ప్రయత్నం చేస్తామని తెలియజేశారు. పాండురంగాపురం గ్రామపంచాయతీలో వెంటనే తాగునీటి సమస్యను పరిష్కరించారు. జగ్గారం, ఈ బయ్యారం గ్రామపంచాయతీ పోతిరెడ్డిపల్లి, రాయి గూడెం గ్రామాలలో రెండు రోజుల్లో తాగునీటి సమస్య తీరుస్తామన్నారు. ప్రభుత్వ అధికారులు ఉన్నది ప్రజలకు పని చేయడానికి, ప్రజా సమస్యలు తీర్చడానికే అన్నారు. గ్రామాల్లో తాగునీటి సమస్య ఉంటే నేరుగా సెక్రటరీలకు గాని తనకు గాని తెలపాలన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం 23 గ్రామ పంచాయతీలలో తాగునీటి సమస్య లేకుండా చూస్తున్నామని తెలియజేశారు. ఆఫీసులో కూర్చుని పని చేసే అధికారిని చూసాము కానీ స్వ యంగా రోడ్లపై తిరుగుతూ ప్రజా సమస్యలు తెలుసుకొని తీర్చే అధికారిని చూస్తున్నామంటూ ప్రజలు ఎంపీఓను కొనియాడు తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీలు జైపాల్ రెడ్డి, చంద్రకుమార్, అనూష, నాగిని, గ్రామస్తులు ఈశ్వర్, బోడ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ సెంటర్లలో ప్రీ స్కూల్ పై అవగాహన కార్యక్రమం



టేకులపల్లి, ఏప్రిల్27, (ప్రజాదర్బార్)టేకులపల్లి మండలంలోని బర్లగూడెం గ్రామపంచాయతీలో అంగన్వాడి సూపర్వైజర్ కే. సక్కుబాయి ఆధ్వర్యంలో అంగన్వాడి సెంటర్లో శనివారం పిల్లలకు ప్రీ స్కూల్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిడిపిఒ మంగతార పాల్గొని మాట్లాడారు. పిల్లల్ని అంగనవాడి ప్రీ స్కూల్లో జాయిన్ చేయించాలని, దానివల్ల పిల్లలకు పాఠశాల పై అవగాహన పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సక్కుబాయి, టీచర్ రమణ, తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరిన దేశాల్

కూకట్పల్లి, ప్రజాదర్బార్ ప్రతినిధి : టిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరిక సీనియర్ నాయకులు గొట్టిముక్కల జస్వంత్ రావు (దేశాల్), ఎం.భీమ్ రావు సీఎం సమక్షంలో చేరిక కూకట్ పల్లి చెందిన పలువురు నాయకులు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. గతంలో కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన ఈ నేతలు కొంతకాలంగా స్తబ్దతగా ఉన్నారు. అయితే ఎమ్మెల్సీ మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి భర్త పట్నం మహేందర్ రెడ్డి విజ్ఞప్తి మేరకు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు అంగీకరించారు. ఇందులో భాగంగా గొట్టిముక్కల జస్వంత్ రావు (దేశాల్), మెలుగు భీమ్ రావు, తులసి వర్ధన్ రావు, రామాంజన్ రెడ్డి, కొమ్ము బాబు, జాన్ తదితరులకు సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కష్టపడి పనిచేసే వారికి కాంగ్రెస్ పార్టీలో గుర్తింపు ఉంటుందని, కూకట్ పల్లి కి చెందిన పలు వురు నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరినందుకు వారిని అభినందించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా పట్నం మహేందర్ రెడ్డికి ఎమ్మెల్సీ, కూకట్పల్లి ఇన్చార్జ్ అయిన బండి రమేష్ కి, కూకట్పల్లి కోఆర్డినేటర్ వినయ్ రెడ్డికి ,కూకట్పల్లి మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డిలతో పేరుపేరునా దేశాల్ ధన్యవాదాలు తెలియజేశారు.



## తాళ్లగడ్డ లో దామన్నకు ఘన స్వాగతం

# కాంగ్రెస్ మయంగా మారిన తాళ్లగడ్డ

## 27 వ వార్డు నుండి మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరిన మాజి కౌన్సిలర్ బైరు దుర్గయ్య



ప్రజా దర్బార్ /ప్రతినిధి సూర్యాపేట: సూర్యాపేట పట్టణంలోని 27 వ వార్డు తాళ్లగడ్డ ఇంద్రవెల్లి ముత్యాలమ్మ గుడి వద్ద జరిగిన కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమావేశం లో సీనియర్ టిపిసిసి ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి సమక్షంలో వార్డు కు చెందిన సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ బైరు దుర్గయ్య కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా బైరు దుర్గయ్యకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామిని అమలు చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామి ఆరు గ్యారంటీ లలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500/- గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు గ్రుహ అవసరాలకు ఉచిత విద్యుత్ ను ఇప్పటికే అమలు చేసినట్లు చెప్పారు. కాంగ్రెస్ పార్టీ చెప్పిన ప్రతి మాట చేస్తుందని, పార్లమెంటు ఎన్నికల తరువాత ప్రతి హామిని అమలు చేస్తామని అన్నారు. మేనెల 13 వ తేదిన జరిగే పార్లమెంటు ఎన్నికలలో ఎంపి అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి చేతి గుర్తుకు ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు. గతంలో తాను ముత్యాలమ్మ తల్లికి బోనం ఎత్తానని, వచ్చే సంవత్సరం కూడ బోనం ఎత్తి ప్రజలకు మంచి చేయాలని ముత్యాలమ్మ తల్లి ని వేడుకుంటానని అన్నారు. గతంలో బైరు దర్గయ్య ను ఈ వార్డు నుండి పోటికి నిలబెడితే ప్రజలు గెలిపించారని అన్నారు. బైరు దుర్గయ్య తెల్లవారేసరికి తన ఇంటికి వచ్చే వారని, అజాత శత్రువని, ఎటువంటి కల్లాకపటం లేని నాయకుడని అభినందనలు తెలిపారు. సూర్యాపేట పట్టణంలోని ప్రతి వార్డు పార్టీ కార్యాలయాలు పెడతామని, ప్రతి 15 రోజులకు ఒకసారి ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ రెడ్డి మరియు తాను ప్రతి వార్డుకు వచ్చి ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తామని అన్నారు. గత పదేళ్ళ బిఆర్ ఎస్ పార్టీ పాలనలో ప్రజల సమస్యలు పట్టించుకున్న నాధుడే లేడని అన్నారు. గత ఎన్నికలలో సాంకేతికంగా ఓడినప్పటికి నైతిక విజయం తనదే అన్నారు. సూర్యాపేట లోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయానికి నిత్యం వందలాది మంది ప్రజలు వచ్చి తమ సమస్యలు చెబుతున్నారని, సంబంధిత అధికారులకు ఫోన్ చేసి వారి సమస్యలు వెంటనే పరిష్కరిస్తున్నట్లు చెప్పారు.

# కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డిని గెలిపించాలి

– మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు



మల్కాజిగిరి, ఏప్రిల్ 27,(ప్రజాదర్బార్): రానున్న మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్ని కలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డికి మద్దతు తెలిపి భారీ మెజారిటీతో గెలిపించా లని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు కోరారు. శని వారం ఆనంద్ బాగ్ లోని క్యాంప్ కార్యాలయం లో మల్కాజిగిరి నియోజ కవర్గంలో ఉన్న చర్చి పాస్టర్ల అందరితో సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా క్రిస్టియన్ పాస్టర్లు మాట్లా డు తూ..ఇండిపెండెంట్ చర్చిలను రెగ్యులరేషన్ చేయా లని, క్రిస్టియన్స్ కమిటీకి బిల్డింగ్ ఏర్పాటు చేయా లని, క్రైస్తవుల సమాధుల కోసం స్థలం ఇచ్చే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లా లని కోరారు. ఆయా సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని ఈ సందర్భంగా మైనం పల్లి హ న్మంతరావు హమీనిచ్చారు. ఈ కార్యక్ర మంలో చర్చి పాస్టర్లు పిలిఫ్, ఇస్సాక్ రాజు, సాధు జోషఫ్,మణి, సర్వనన్,శామ్యూల్,పద్మారావు,జాన్ పాల్,బెన్ హర్,శ్రీనివాస్ రావు,ఆనంద్ రావు, స్వీటీ, కాంగ్రెస్ నాయకులు బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, జీఎన్ వీ సతీష్ కుమార్,బి కే శ్రీనివాస్, సంతోష్ రాందాస్, జీడీ సంపత్ గౌడ్, వినోద్ యాదవ్,పంజా శ్రీనివాస్ యాదవ్,కన్నా,పార్థ సారథి,సందీప్ గౌడ్, ఫరీద్, శ్యామ్ రావు పాల్గొన్నారు

## అల్వాల్ సిఐని మర్యాదపూర్వకంగా కలిసిన జాతీయ మానవ హక్కుల సంఘం సభ్యులు



అల్వాల్, ఏప్రిల్ 27 (ప్రజాదర్బార్): అల్వాల్ పట్టణంలోని పోలీస్ స్టేషన్ లో శనివారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జాతీయ మానవ హక్కుల ముఖ్యకార్యదర్శి డాక్టర్ ప్రదీప్ అరుణోదయ్ తన బృందంతో కలిసి అల్వాల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. అదేవిధంగా తమా కమిటీ సభ్యులను పరిచయం చేశారు. ఈ సందర్భంగా సమస్యలను పరిష్కరించడంలో సహకరించవలసిందిగా సీఐని కోరారు. ఇందుకు ఎస్‌హెచ్ఓ స్పందించి సమస్యల పరిష్కారంలో తమ వెంట ఉంటామని హామీ ఇచ్చారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ మానవ హక్కుల సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించ వచ్చు: ప్రిన్సిపాల్ శ్రీధర్

## వేసవి సెలవులలో తల్లిదండ్రులు పిల్లల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

మల్కాజిగిరి, ఏప్రిల్ 27, (ప్రజాదర్బా ర్): విద్యార్థులు కష్టపడి కాకుండా, ఇష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధించి, జీవితంలో ఆశించిన ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని ఫ్రొబెల్స్ గార్డెన్ పాఠశాల నిర్వాహకులు పి. శ్రీధర్ అన్నారు. 2023- 24 సంవత్స రంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పాఠ శాల విద్యార్థిని, విద్యార్థులకు శనివా రం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసి న సమావేశంలో ఆయన అవార్డులు ప్రధానం చేశారు.ఆయన మాట్లాడుతూ..గత 56 సంవత్సరాలు గా విద్యారం గంలో తమకు సుదీర్ఘ అనుభవం ఉందన్నారు.తమ పాఠశా లలో విద్యార్థుల కు అన్ని రకాల సౌక ర్యాలతో విద్యను బోధిస్తామని తెలి పారు. వారికి ఇష్టమైన రంగంలో ప్రత్యేక శ్రద్ధతో విద్యను బోధిస్తామన్నా రు .ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యా ర్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామన్నా రు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడ లలో కూడా రాణిం చాలని సూచించా రు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బం ది పాల్గొన్నారు. వేసవి సెలవులలో పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని ప్రిన్సిపాల్ శ్రీధర్ విద్యార్థుల తల్లిదండ్రులకు సూచిం చారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లా డుతూ వేసవి సెలవులు వచ్చాయంటే విద్యార్థులు అల్లరిగా బయట తిరుగు తారని తెలిపారు. తల్లిదండ్రులను వారిని జాగ్రత్తగా గమనిస్తూ బయటకు వెళ్లకుండా చూడాలన్నారు. ముఖ్యంగా ఫోన్లు ఇవ్వకూడదని, బయటకి వెళ్తే ఎవరైనా తోడుగా వెళ్లాలని ఆయన సూచించారు. పిల్లలకు బైకులు, స్కూటీలు ఇవ్వకూడదని, క్వారీలు, బావుల వద్దకు పిల్లలని వెళ్లనివ్వకూ డదని సూచించారు.ముందస్తుగా తగి న జాగ్రత్తలు తీసు కుంటే తర్వాత మనం ఇబ్బంది పడబోమని ఆయన తెలిపారు.



## పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపుకోరి ఎనిఎంసీ పరిధిలో భారీ బైక్ ర్యాలీ

నిజాంపేట్, ప్రజాదర్బార్ ప్రతినిధి : మే 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్ఎంసీ కాంగ్రెస్ అధ్యక్షుడు కొలన్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమంలో భాగంగా శని వారం కాంగ్రెస్ శ్రేణులు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఎంట్రన్స్ కమాన్ నుండి భారీ బైక్ ర్యాలీగా ప్రచారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్కాజ్గిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హరి వర్ధన్ రెడ్డి, కుత్బుల్లా పూర్ కాంగ్రెస్ ఇంచార్జ్ కొలన్ హనుమంత రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సీనియర్ నాయకులు కూన శ్రీశైలం గౌడ్, టి పి సి సి ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నాయకులు పున్నారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు వేలాదిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో సప్తపది గార్డెన్స్ లో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృతసా ్థయి సమావేశంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపునకు కృషి చేయాలని ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవ చేసే వ్యక్తి సునీత మహేందర్రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించు కోవాలని అందుకు మనమందరము కృషి చేయాలని ఇంటింటికి రేవంత్ రెడ్డి పాలన కాంగ్రెస్ అభివృద్ధి పథకాలను తెలియజేయాలని కార్యకర్తలకు తెలియ జేశారు. ఎస్టీ సెల్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు,,మహిళా కాంగ్రెస్ నాయకులు, వివిధ సామాజిక వర్గాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీతోనే ప్రజల సంక్షేమం సాధ్యం

## - కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్



అల్వాల్, ఏప్రిల్ 27 (ప్రజాదర్బార్): బిఆర్ఎస్ పార్టీతోనే ప్రజల సంక్షేమం సాధ్యమని వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ పేర్కొన్నారు. శనివారం అల్వాల్ సర్కిల్ వెంకటాపురం 135 డివిజన్ పరిధి యాదమ్మ నగర్ లో కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ ఆధ్వర్యంలో మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కోసం ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, జెడి రాము, రాజేష్, స్వప్న, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా అల్వాల్ 134 డివిజన్ లో బిఆర్ఎస్ కార్యకర్తలు రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కోసం ప్రచారం కొనసాగించారు. కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మల్లేష్ గౌడ్, రాజేందర్, గిరి, వీణ కార్యకర్తలు పాల్గొన్నారు.